www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 12, జూన్ 2024 పేజీలు : 4



2లో..

## 5 ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలి

బడిబాట అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న 23, 35 వ వార్డు కౌన్సిలర్లు వై.శ్రీనివాస్ రెడ్డి, రుక్మాందర్ బండారి

# ప్రజలంటేనే.. ప్రభుత్వం

- ప్రజాపాలనను సక్రమంగా నిర్వర్తించాలి
- గత ప్రభుత్వం హయాంలో 39 వేల కోట్ల మిషన్ భగీరథ నిధులు అస్తవ్యస్తం
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి స్కూల్స్ తో పాటు కాలేజీల నిర్మాణం
- ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత మన పై ఉంది
- ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టుల మీద ప్రత్యేక దృష్టి
- సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికీ రుణమాఫీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి : పొంగిలేటి శ్రీనివాసరెడ్డి




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ అక్షరం న్యూస్:** ప్రజలంటేనే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ హాలులో రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖల జిల్లా అధికారులు సమీక్ష సమావేశం మరియు పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు, ఆసరా పింఛన్లు అందేలా చూడాలని, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామపంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా రిపేర్లు ఉంటే సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు.

**జిల్లాలో ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా చర్యలు**

గత ప్రభుత్వం హయాంలో 39 వేల కోట్లు ఖర్చు చేసిన గ్రామాలలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, మా ప్రభుత్వం వచ్చాక మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని, గిరిజన గ్రామాలలో నిర్మాణం చేపట్టే రోడ్లు ఫారెస్ట్ వారు అడ్డంకులు సృష్టిస్తే దానికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి అన్ని గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

భద్రాచలం, కొత్తగూడెం డివిజన్లలో 30 శాతం కంటే ఎక్కువ నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శపాఠశాల

మిగతా3 లో..

3లో..

## ప్రతి విద్యార్థి విద్యా, ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్ ఉండేలా చర్యలు
- విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత అంశంలో రాజీ పడవద్దు
- పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణ సమయంలో ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా వ్యవహరించాలి
- విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకోవాల్సిన చర్యలపై విద్యాశాఖ
- అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, వ్యాయమ ఉపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2లో..



# ప్రధాన ప్రతిపక్షంగా బి.జె.పి..!

- వేగంగా మారుతున్న సమీకరణాలు
- బలమైన శక్తిగా ఎదిగిన బి.జె.పి.
- పార్టీ శ్రేణుల్లో జోష్
- పెరిగిన ఓట్ల శాతం

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) /అక్షరం న్యూస్:** అసెంబ్లీ కంటే ఎక్కువగా పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకున్న బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించింది. బి.ఆర్.ఎస్.బలహీనతను కరెక్ట్ గా క్యాష్' చేసుకుందని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో గెలిచిన బి.జె.పి.పార్లమెంట్ ఎన్నికల్లో కూడ అదే తరహా లో కాంగ్రెస్ కు టఫ్ ఫైట్ ఇచ్చిందనడం లో ఎలాంటి సందేహం లేదు.పైగా పదహారు శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించి తన పట్టు కు బీజం వేసింది.అధికార కాంగ్రెస్ తో పోటీ పడి ఓటు బ్యాంక్ పెంచుకుంది.ఈ రెండు ఎన్నికలతో బి.జె.పి.ఆత్మ స్థైర్యం పెరిగింది, గెలిచిన అభ్యర్థుల కు వచ్చిన మెజారిటీ కూడ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచింది. ప్రస్తుతం ఉన్న ప్రజాదరణను కాపాడుకుంటే బీజేపీ తెలంగాణలో బి.ఆర్.ఎస్ ను వెనక్కి నెట్టి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయమని రాజకీయ విశ్లేషణ జరుగుతుంది. మొత్తానికి తెలంగాణ సమాజం ఒక కొత్త ఒరవడి కు దారి తెరిచింది. రాష్ట్రంలో కేడర్ కూడ లేకుండా పోయిన కాంగ్రెస్ చెదిరిన కేడర్ ను సమకూర్చుకుని,వారిలో ఆత్మ స్థైర్యం నింపి

మిగతా2 లో..

# ప్రతి విద్యార్థి విద్యా, ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -11 అక్షరం న్యూస్ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధి చెందేలా ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యతోపాటు క్రీడలలో సైతం విద్యార్థులు రాణించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విద్యా సంవత్సరం ప్రారంభ మవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకోవాల్సిన చర్యలపై విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయు లతో సమీక్షించారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గతంలో కంటే కనీసం పది శాతం అదనంగా విద్యార్థుల ఎనరోల్మెంట్ పెరగాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి గ్రామంలో పాఠశాలల్లో చేరిన విద్యార్థుల జాబితా నుంచి ప్రైవేటు పాఠశాలల్లో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రైవేటు పాఠశాలకు పంపడానికి గల కారణాలు తెలుసు కోవాలని, ఆ వివరాలతో ప్రత్యేకంగా నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

పాఠశాలలకు టీచర్స్, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, ప్రతిరోజు పాఠశాలలో టీచర్స్ హాజరుపై నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు.

పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కాని విద్యార్థులకు సంబంధించి జాబితా రూపొందించి వారు హాజరు కాకపోవడానికి గల సమస్యలు తెలుసుకొని, వీలైనంత వరకు పరిష్కరించి విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రతి విద్యార్థి యొక్క విద్యా ప్రమాణాలు తెలుసుకునేందుకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు.

విద్యార్థుల ప్రమాణాల ఆధారంగా వారిని 3 భాగాలుగా విభజించాలని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా ప్రత్యేక విద్యా బోధన పద్ధతులను పాటించాలని కలెక్టర్ తెలిపారు.

విద్యతో పాటు క్రీడలలో సైతం విద్యార్థులను ప్రోత్సహించాలని, దీనికోసం ప్రత్యేకంగా మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు తప్పనిసరిగా ఒక స్పోర్ట్స్ పీరియడ్ ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన సామాగ్రి, ఇతర ఏర్పాట్ల అంశంలో జిల్లా యంత్రాంగం నుంచి పూర్తిస్థాయి సహకారం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పీఈటీ లకు కొన్ని పాఠశాలల బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని, పీఈటీ లు సదరు పాఠశాలల పరిధిలోని విద్యార్థుల హైట్, వెయిట్, ఫిట్ నెస్ అంశాలకు సంబంధించి ప్రాథమిక నివేదిక సిద్ధం చేయాలని, విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడటం వారి శారీరక ఎదుగుదలకు, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులు రెగ్యులర్ గా స్పోర్ట్స్ ఆడటం వల్ల భవిష్యత్తులో జీవితంలో ఎదురయ్యే సమస్యలను, ఎత్తు పల్లాలను, జయాపజయాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రోజు విద్యార్థులు కొంత సమయం గ్రంథాలయంలో గడిపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి పాఠశాలలో వారానికి ఒక రోజు యోగ పీరియడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, మధ్యాహ్న భోజన నాణ్యత అంశంలో ఎక్కడా ఎటువంటి రాజీ పడవద్దని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే సన్న బియ్యం స్టాక్ నాణ్యతను పాఠశాలకు వచ్చినప్పుడే ప్రధానోపాధ్యాయులు చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థలం అందుబాటులో ఉన్న పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేయాలని, పిల్లలకు మంచి పౌష్టికాహారం నాణ్యంగా, రుచిగా అందజేయాలని అన్నారు.

పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ నుంచి అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలలు పున: ప్రారంభం నుండి లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం భోజనం నాణ్యత అంశంలో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

రాబోయే విద్యా సంవత్సరంలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ మీటింగ్ లో ఉపాధ్యాయులు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు మనం జవాబుదారీతనంతో పని చేయాలని, విధులలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పట్ల ఇకనుంచి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దఅనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన వసతులపై ప్రధాన ఉపాధ్యాయుల నుంచి ఫీడ్ బాక్ తీసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పీఎం షేక్, ప్రధాన ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాద్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి టౌన్ జూన్ 11 అక్షరం న్యూస్ :** ఆంధ్రపదేశ్ రాష్టంలోని పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు దర్శనానంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నామన్నారు.



# 5 ఏళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలి

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /జూన్.11/అక్షరం న్యూస్:** 5.సం" లోపు చిన్నారులను అంగనవాడి సెంటర్స్ లో చేర్పించాలని 23వ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాందర్ బండారి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్ ,35వ వార్డు గాజుల రాజాం బస్తి, రామాటాకిస్ అంగన్ వాడి బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి , రుక్మాందర్ బండారి ఏసీ.డిపిఓ అరుణ కుమారి, మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను అంగనవాడి సెంటర్స్ లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడి సెంటర్స్ లో చిన్నారుల ఎదుగుదలకు మంచి పౌష్టికాహారం, బాలామృతం, పాలు ,గుడ్లు , బిస్కెట్స్ ఇవ్వడం జరుగుతుందని, ఆట పాటలతో పిల్లలను కంటికి రెప్పలా కన్న తల్లుల వలె అంగన్వాడీ టీచర్స్ ఆయాలు చూసుకోవటం జరుగుతుందని ,అంగన్వాడి టీచర్స్ ఆయాలు అంగన్వాడి సెంటర్స్ ను జాగ్రత్తగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫ్రీడింగ్ పౌష్టికాహారం అందించాలని, డ్యూటీని బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్స్ లో పిల్లలకు గాని తల్లులకు గాని గర్భిణి స్త్రీలకు గాని ఎటువంటి ఇబ్బందులు జరిగిన టీచర్స్ మీద ఆయా మీద తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద మరియు టీచర్స్ గోగిరాధ, రజిని, ఆయాలు తులసి, అనసూర్య మరియు వార్డు పెద్దలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## విత్తన డీలర్లు విధిగా రైతులకు రసీదు ఇవ్వాలి

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్
- పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 11 అక్షరం న్యూస్ :** విత్తన డీలర్లు తమ వద్ద కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడియా కింద కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

పెద్దపల్లి మండలం పలు గ్రామాల్లో, పెద్దపల్లి పట్టణంలో గల పలు విత్తన డీలర్ల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి కే అలివేణి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విత్తన డీలర్లు అందరూ తప్పకుండా రసీదులు ఇవ్వాలి మరియు స్టాక్ బోర్డులను, స్టాక్ రిజిస్టర్ లను సరిగ్గా నిర్వహించాలి మరియ విత్తనాల విక్రయంలో పారదర్శకత నిర్వహించాలని డీలర్లకు నిబంధనలు జారీ చేయడం అయినది.

## ప్రధాన ప్రతిపక్షంగా బి.జె.పి..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాధరణ పొందడం చిన్న విషయం కాధు.కె.సి.ఆర్. ను ఢీ కొట్టడం లో రేవంత్ రెడ్డి చతురత , చురుకుదనం ఎంతగానో సహాయ పడింధి. ఒకానొక దశ లో హుజూరాబాద్ లో ఈటెల గెలుపు,సాగర్ లో కాంగ్రెస్ ఓటమి, నల్గొండ జిల్లా మునుగోడు లో మూడో స్థానం లోకి దిగ జారింగా కాంగ్రెస్ పని ఖతం అనుకుంటున్న సమయంలో, ముఖ్య పోటీ బి.జె.పి, బీ.ఆర్.ఎస్. మధ్య ఉండబోతున్నట్లు పరిస్తితులు కనిపించిన, కాంగ్రెస్ చాతుర్యం గా వ్యవహరించింది.రాష్ట్రంలో అధికారం సాధించడంతో పాటు,పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు సాధించడం కూడ కాంగ్రెస్ విజయమనే చెప్పుకొవాలి. ఇక బి.ఆర్.ఎస్ లేకుండా చేయడమే బి.జె.పి. వ్యూహం కాబోతుందా! అంటే అవుననే సమాధానం పరిస్థితులు చూస్తే అర్థం అవుతుంది.పార్లమెంట్ లో ఖాతా కూడ తెరువని బి.ఆర్.ఎస్ కు తిరిగి పూర్వ వైభవం దక్కే అవకాశాలు చాలా తక్కువ ఉన్నట్లుగా పరిస్తితులు మారుతున్నాయి. రాబోయే రోజుల్లో బీజేపీనే ప్రధాన ప్రతిపక్షంగా మారే ప్రయత్నాలు జరుగవచ్చు. భారతీయ జనతాపార్టీ రాష్ట్రం లో బలపడుతోంది. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని ఐదు చోట్ల గెలిచింది.ఆ తర్వాత టి.డి.పి.పూర్తిగా బలహీన పడినా బి.జె.పి.మాత్రం బలం పెంచుకుంది. ప్రస్తుతం బి.ఆర్.ఎస్ ను వదిలెందుకు ఆ పార్టీ నేతలు సిద్దమవుతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఎవరు ఎటు వైపు వెళతారో ఊహించడం అంత సునాయసం కాధు. నాయకులు బి.జె.పి లో రాజకీయ భవిష్యత్తు ను వెతుక్కుంటున్నారు. బి.జె.పి ను ఇప్పుడు ఎవరు బలహీనంగా చూడటం లేధు. రాబోయే రోజుల్లో పార్టీలో చేరికలు పెరగవచ్చు.బి.జె.పి. చేరికల్ని ప్రోత్సహిస్తే, ప్రతిపక్ష పార్టీ గా హోదా ను సాధించడం అంతా కష్టమేమీ కాదు.బి.ఆర్.ఎస్. విపత్కర పరిస్తితులను ఎదుర్కుంటుంది,రాజకీయ దురంధరుడు కె.సి.ఆర్.ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో,2029 ఎన్నికల వరకు రాష్ట్ర రాజకీయాలు ఎటువైపు వెళతాయో,!బి.ఆర్.ఎస్.మళ్ళీ పుంజుకోవడం సాధ్యమా! ప్రస్తుత పరిస్తితులను ఎదుర్కొని నిలబడటం దాదాపుగా సాధ్యం కానీ విషయంగా కనబడుతుంది. పైగా ముఖ్య ప్రతిపక్ష పార్టీగా బి.జె.పి ఎదిగే అవకాశాలు మాత్రం ఎక్కువగా ఉన్నాయి.

## ఆదివాసీల దీక్షలకు నవ నిర్మాణ సేన మద్దతు.



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 11/అక్షరం న్యూస్:** కొమరం భీమ్ కాలనీకి చెందిన ఆదివాసీలు చేస్తున్న భూ పోరాటానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయికి మంగళవారం పూలమాల వేసి రెండవ రోజు దీక్షలకు మద్దతు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు,ఆదివాసుల భూములకు రెవిన్యూ అధికారులు కాపలా దారులుగా ఉండి భూము లను రక్షించాలని అన్నారు.పీసా గ్రామ సభలు నిర్వహించి వారికి న్యాయం చేయాలని కోరారు. రెవిన్యూ అధికారులు సమస్య పరిష్కరించేం దుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని ఆదివాసులకు హామీ ఇచ్చారు.జీఎస్పీ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు డిఎస్పీ: రెహమాన్**
**- కొత్తగూడెం పట్టణంలోని మతపెద్దలతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన వన్ టౌన్ పోలీసులు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.11/ అక్షరం న్యూస్:** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ రెహమాన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం 1టౌన్ పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొని మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు రవి, విజయ కుమారి ,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో పాడి గేదె మృతి



**హనుమకొండ/భీమదేవంపల్లి/ జూన్ 11(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన రైతు బొంకూరి ఉప్పలయ్య కి చెందిన పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. పాడి గేదె మృతితో జీవనోపాధిని కోల్పోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ప్రజలంటేనే.. ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

పనులు త్వరగా పూర్తిచేసి పిల్లలకు ఇబ్బంది కలగకుండా పండుగ వాతావరణంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులను సంప్రదించి పాఠశాలలను ప్రారంభోత్సవం చేయాలని, అదే రోజు పిల్లలకు బుక్స్, యూనిఫామ్ మిగతా మెటీరియల్ అందజేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోని గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పిల్లలకు మొదటి విడతగా తెలుగు లో విద్యాబోధన ప్రారంభించామని, రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి రాష్ట్రంలో 650 కోట్లు పైచిలుకు నిధులు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 80 శాతం వరకు పాఠశాలలు పూర్తయ్యాయని, వారం రోజుల్లో అన్ని పాఠశాలలు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి స్కూల్స్ తో పాటు కాలేజీల నిర్మాణం కూడా చేపట్టామని అన్నారు.

### ఎటువంటి అవతవకలు జరగకుండా ధరణి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ

ఎటువంటి అవతవకలు జరగకుండా ధరణి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని, ధరణి ఆన్లైన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వస్తే తప్పనిసరిగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 45 వేల పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎలక్షన్ కోడ్ రాకముందే లక్ష వరకు క్లియర్ చేశామని, ఆ తర్వాత మిగిలిన దరఖాస్తులు కొత్తగా రైతులు సమర్పించిన దరఖాస్తులు కలుపుకొని రెండు లక్షల 55 వేలు పెండింగ్ లో ఉన్న వాటిని ధరణి లోపాలు సరిదిద్ది యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లో పరిష్కరిస్తామని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో ముఖ్యంగా చాతకొండ, రేగళ్ల ,పాల్వంచ లలో వేల ఎకరాలు భూములకు ఆన్లైన్ ప్రక్రియలలో సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు.

### పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలి

వర్షాకాలం ప్రారంభమైనందున వైద్య పరంగా మారుమూల గిరిజన గ్రామాలలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా అంబులెన్సును అందుబాటులో ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది స్థానికంగా ఉండేలా సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రిమోట్ ఏరియాలలో నియోజకవర్గాలలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో, ఆర్డీవోలు జిల్లా అధికారులు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో సిబ్బంది అందరూ ఉండేలా చూడాలని ఏదైనా గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం అసంపూర్తిగా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు.

### జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు

భద్రాచలం నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజన గ్రామాలలో త్రి ఫేస్ కరెంటు సరిగా లేదని దానికి సంబంధించిన సర్వే చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలని అలాగే వైరా నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజనులు నివసించే గ్రామాలు ఎక్కువగా ఉన్నందున ఫారెస్ట్ వారు అడ్డంకి లేకుండా వ్యవసాయ భూములకు కరెంటు, బోర్లు సౌకర్యాలు కల్పించాలని, జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఆగస్టు సెప్టెంబర్ మాసం వరకు ఎరువులు సిద్ధంగా ఉంచి రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీలోగా రైతులం దరికీ రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వ భూములు గానీ ప్రజలకు సంబంధించిన పట్టా భూములు గాని ఎవరైనా కబ్జా చేసినట్లు తన దృష్టికి వస్తే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యు లు మాలోతు రాందాస్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాం క అల, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జెసి వేణుగో పాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.















# కనీస వేతన హామీని అమలు చెయ్యాలి

**- కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల ధర్నా**
**- మంత్రి పొంగులేటి కి వినతి పత్రం అందించిన ఏఐటీయూసీ నాయకులు**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.11 /అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్టంలో పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కనీస వేతనం రూ.10,000 వేలు ఇస్తాం అని ఇచ్చిన హామీని అమలు చెయ్యాలని , భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ అధ్యర్యంలో వంట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూదప్రభుత్వం వంట కార్మికులకు నిత్యావసర సరుకులు , కోడి గుడ్లు సరఫరా చెయ్యాలని అని డిమాండ్ చేశారు. అల్పాహారం , స్నాక్స్ , వండిన పనికి పారితోషికం అందించాలని, ఇన్సూరెన్స్ , హెల్త్ కార్డు , యూనిఫామ్ , అమలు చెయ్యాలని, వంట కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సతన్నపల్లి విజయ లక్ష్మి కోరారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి రానున్న రోజుల్లో వంట కార్మికుల సమస్యలు పరిస్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు . జిల్లా నాయకులు మంగ ,ప్రభావతి , ముత్యాలు, రమణ, కే .అరుణ, ఎం.పద్మ , క్రాంతి , సరళ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు





ఓదెల/పెద్దపల్లి జూన్ 11(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని నాంసాని పల్లి గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా బుధవారం ముందుగా పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా సమర్పించారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈరావేణ రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కందుల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు గురువారం పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా ముందుగా పోచమ్మను మొక్కుకోవడం అనవైతి ఈ సందర్భంగా భారీ ఎత్తున బోనాలు పోచమ్మ తల్లికి సమర్పించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈరవేణ రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మృగశిరా మాసంలో ముదిరాజ్ కులాస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలు చేసుకోవడం జరుగుతుందని గ్రామంలో ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి తల్లికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని గురువారం రోజున పెద్ద ఎత్తున బోనాలు తరలివెల్లి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకొని వారి దీవెనలు అందుకోవడం జరుగుతుందని అదేవిధంగా ముదిరాజ్ కులాస్తులనే కాకుండా అందరినీ సుభిక్షంగా చూసి వర్షాలు పడి పంట పిల్ల పాపతో కలకలాడే విధంగా చల్లని చూపు చూడాలని ఆ అమ్మవారిని మొక్కుకోవడం జరుగుతుందని గురువారం జరిగే పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి వీరవైన పైదయ్య ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్ నేదురు రాజు ముదిరాజ్ నూనె రమేష్ ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్ సంజీవ్ కుమార్ ముదిరాజ్ శ్రీకాంత్ ముదిరాజ్ తో పాటు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు?.

## వరదలవేల యువత సేవలందించాలి.

**- ఎస్సై ఆర్. అశోక్**





**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 11/అక్షరం న్యూస్:** గోదావరి వరద ముంపునకు గురయ్యే గ్రామాలు టేకుల బోరు,వెంగళరావు పేట,తురసవాని గూడెం ప్రజలందరూ వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆర్. అశోక్ అన్నారు.మంగళవారం గ్రామస్తులతో గత గోదావరి వరద సమయంలో ఎదుర్కొన్న సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. మరికొద్ది రోజులలో గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున సమస్యలను చేదించ డానికి సిద్ధంగా ఉండాలని అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామంలోని యువత యూనిఫామ్ లేని పోలీసుల వలె సహాయ సహకారాలు అందిం చాలని కోరారు.ఆయా గ్రామాల్లోని యువత, గ్రామ పెద్దలతో వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేశారు.వరద సమయంలో ఏర్పడే సమస్యలను ఆ గ్రూప్ ద్వారా పోలీసు అధికారులకు తెలియ పరచి సహకరించాలని కోరారు.పోలీస్, సిఆర్పిఎఫ్,సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలపై విచారణ

**- అందిన ఫిర్యాదు మేరకు యారో ఏజెన్సీ పై విచారణ ప్రారంభం అవకతవకలు నిజమని తేలితే కఠిన చర్యలు జిల్లా ఉపాధి కల్పనా అధికారిని : వేల్పుల విజేత**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /జూన్.11/ అక్షరం న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాళ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల మంజూరు అయిన (73) అవుట్సోర్సింగ్ నియామకాల లో అవుకతవుకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత మంగళవారం విచారణ ప్రారంభించారు. జిల్లా వైద్య కళాశాలను సందర్శించి ఎన్ని పోస్టులు మంజూరయ్యాయి , ఎందరు నమోదు చేసుకున్నారు, ఎందరు అర్హత సాధించారు మరియు ఎంతమంది ఉద్యోగాలు పొంది అక్కడ విధులు నిర్వహిస్తున్నారు, అని తదితర వివరాలను ప్రిన్సిపల్ , జిల్లా వైద్య కళాశాల లక్ష్మణ రావు ను వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు .ఇట్టి విచారణను సత్వరమే పూర్తి చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తానని తెలియజేశారు. ఇట్టి పోస్టులు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే నియామకం చేయాలని, ఎటువంటి పైకం అయినా తీసుకుని నియామకం చేశారని తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన గోపాలమిత్ర సంఘం



**మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 11 ( అక్షరం న్యూస్ ):** పశుగాన అభివృద్ధి శాఖలో గోపాలమిత్రులుగా 1530 మందికి పెండింగ్ బకాయిలను 7,36,18,560 కోట్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విడుదల చేయడం పట్ల గోపాలమిత్రుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్ హర్షం వ్యక్తం చేశారు సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎన్నికల సమయంలో గోపాల మిత్రుల సంఘానికి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా వంద రోజుల్లోనే టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన 21 నెలల పిఆర్సి బకాయిలు విడుదల చేసిందన్నారు మిగిలిన సమస్యలు సైతం త్వరలో పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు బకాయి లు విడుదల చేసిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్కుతో పాటు సహకరించిన జిల్లా మంత్రులు దామోదర్ రాజనర్సింహ మరియు కొండ సురేఖ గారికి కృతజ్ఞతలు తెలిపారు మెదక్ జిల్లా అధ్యక్షులు పల్లె పాటి అశోక్,ఉపాధ్యకులు మల్లేష్ గౌడ్ ,సలహాదారులు రామ స్వామి ,సెక్రటరీ నెలూరు యాదవ్ ,కోశాధికారి పిట్ల రమేష్ ,గోపాల మిత్రులు శ్రీనివాసు ,కమిటీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## మిషన్ భగీరథ లబ్ధిదారుల వివరాల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**- ఎంపిడిఓ కృష్ణయ్య**



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/11(అక్షరం న్యూస్):** మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ సర్వే లో భాగంగా లబ్ధిదారుల వివరాలు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎం పి డి ఓ కృష్ణయ్య సూచించారు . మంగళవారం మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి,చిన్న ముద్దునూర్. బండ పల్లి.గట్టురావిపాకుల.గౌతం పల్లి. గడ్డంపల్లి. అనంతసాగర్.గ్రామాలను సందర్శించి పరిశీలించారు సర్వే ను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గడ్డంపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత పాఠశాల ఉపాధ్యాయునికి సూచించారు గౌతంపల్లి లో అంతర్గత రోడ్డును ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్న ఇంటియజమానికి చట్టవిరుద్ధంగా నడుచుకోవద్దని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, అనంతసాగర్ గ్రామ పంచాయితీ రికార్ధులను అప్డేట్ చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగినది.

## జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /జూన్ 11 అక్షరం న్యూస్:** శాసనసభ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా అదేవిదంగా ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించినందుకు అలాగే మాదన్నపేట రబీ ఆయకట్టు రైతంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా లి పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మాదన్నపేట రబీ ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో పంటలకు నీటిని అందించెందుకు సహకరించినందుకు కలెక్టర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది మాదన్నపేట చెరువు కింద రబీ పంట పండించుటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ది మీ వ్యక్తిగత కృషి చాలా ఉన్నదని కలెక్టర్ రవీందర్ రావు ని ఈ సందర్బంగా అభినందిచడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో నర్సంపేట పిఏసిఎస్ సొసైటీ చెర్మెన్ బొబ్బల రమణారెడ్డి మహేశ్వరం మాజీ సర్పంచ్ నిరంజన్ రెడ్డి లు పాల్గొన్నారు.